ఆరు గ్యారెంటీల అమలుకు సిద్ధం

- బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కాంగ్రెస్
- న్యాయయాత్రలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

న్యాయయాత్రలో కొత్తకోటకు వచ్చిన రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటిశ్రీని వాస్‌రెడ్డి

మదనాపురం, ఫిబ్రవరి 8 : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. త్వరలోనే కార్యాచరణ పూర్తిచేసి సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేస్తామన్నారు. సీడబ్ల్యూసీ సభ్యుడు వంశీచంద్‌రెడ్డి నిర్వహిస్తున్న న్యాయయాత్ర గురువారం కొత్తకోటకు చేరింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యేలు మేఘారెడ్డి, అనిరుధ్‌రెడ్డి, శ్రీహరితో కలిసి మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా ఆశీర్వాదంతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. కేంద్రంలోనూ కాంగ్రెస్‌ను గెలిపిస్తే రాష్ట్రానికి భారీగా నిధులు వస్తాయన్నారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి కాంగ్రెస్ పార్టీ అన్నారు. మత విద్వేషాలతో రెచ్చగొట్టే బీజేపీకి ఓటేస్తే మన అభివృద్ధిని మనమే దూరం చేసుకునేటోళ్లం అవుతామన్నారు. కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సోలీపూర్‌ను మండలకేంద్రంగా ప్రకటించాలి

ఖిల్లాఘణపురం, ఫిబ్రవరి 8 : మండలంలోని సోలీపూర్ గ్రామ పంచాయతీని మండల కేంద్రంగా ప్రకటించాలని గురువారం హైదరాబాద్‌లో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి గురువారం మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి వినతిపత్రాన్ని అందజేశారు. సోలీపూర్ మండలంలోని పెద్ద గ్రామ పంచాయతీ అని అభివృద్ధిలో ఆదర్శ గ్రామంగా నిలుస్తూ వస్తుందని మంత్రి, ఎమ్మెల్యే దృష్టికి ఆయన తీసుకెళ్లారు. సోలీపూర్ గ్రామ పంచాయతీని నూతన మండలంగా ప్రకటించాలని ఆయన వారికి వినతిని అందజేశారు.. అందుకు మంత్రి సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటిస్తానని హామీ ఇచ్చినట్లు రవీందర్‌రెడ్డి తెలిపారు. అనంతరం మంత్రి, ఎమ్మెల్యేకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

వర్తక సంఘం అధ్యక్షుడిని సన్మానించిన మాజీ మంత్రి

వర్తక సంఘం నూతన అధ్యక్షుడు పాలాది సుమన్‌ను సన్మానిస్తున్న మాజీ మంత్రి

వనపర్తి, ఫిబ్రవరి 8 : పట్టణ వర్తక సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పాలాది సుమన్‌ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి శాలువా కప్పి గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ నిజాయితీగా వ్యాపారం చేసుకొనే ప్రతి ఒక్కరికీ నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, వివాద రహితంగా సంఘాన్ని నడిపించి అందరి మన్ననలు అందుకోవాలని సూచించారు. అనంతరం నూతన అధ్యక్షుడితో సంఘం సభ్యులను మాజీ మంత్రి అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్,మీడియా కన్వీనర్ అశోక్, వర్తక సంఘం నాయకులు విష్ణు, మహేశ్, హరికృష్ణ, ప్రశాంత్, శ్రీకాంత్, నాయకులు జాత్రు నాయక్, బీచుపల్లియాదవ్, బాబూ నాయక్ పాల్గొన్నారు.

రామన్‌పాడు ప్రాజెక్టు పరిశీలన

రామన్‌పాడు జలాశయాన్నిప రిశీలిస్తున్నకలె క్టర్,మ త్స్యశాఖమ ంత్రిసన్‌గో పి

మదనాపురం, ఫిబ్రవరి 8 : మండలంలోని రామన్‌పాడు ప్రాజెక్టును రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ గోపి, కలెక్టర్ తేజస్ నందలాల్‌తో కలిసి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జలాశయం వద్ద ఆక్వా హబ్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేశామన్నారు. నీటిపారదుల శాఖ అధికారులతో పాటు రెవెన్యూ అధికారులతో మాట్లాడి ప్రాజెక్టుకు సంబంధించిన భూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రామన్‌పాడు జలాశయం నీటిని పరిశీలించి నీటినిల్వ సామర్థ్యం వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మత్స్యశాఖ ఏడీ మురళీధర్, రహమాన్, నీటి పారదుల శాఖ ఇంజినీర్ వెంకట్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, తాసీల్దార్ అబ్రహం లింకన్, మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్‌రాజు పాల్గొన్నారు.

3,200 ట్రాక్టర్ల ఇసుక డంప్ సీజ్

పెబ్బేరు, ఫిబ్రవరి 8 : ప్రభుత్వ నిబంధనల వ్యతిరేకంగా డంప్ చేసిన 3200 ట్రాక్టర్ల ఇసుకను ఆర్డీవో ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ అధికారులు దాడి చేసి పెబ్బేరు మండలం రాంపూర్ పరిధిలో గుర్తించినట్లు కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఇసుక మొత్తాన్ని సీజ్ చేసి డంప్ చేసిన వారి ఆచూకీ కోసం పోలీసులు వెతుకు న్నారని తెలిపారు. నిబంధనలు వ్యతిరేకంగా ఇసుకను డంప్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

12నుంచి ప్రతిష్ఠాపనోత్సవాలు

అయిజ, ఫిబ్రవరి 8: పట్టణంలోని భ్రమరాంబిక, గుంత, మిట్టరామలింగేశ్వరాలయంలో ఈ నెల 12 నుంచి 14 వరకు విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు నిర్వహిస్తున్నట్లు అర్చకులు రఘుశర్మ, సేవకులు మహేశ్, గోపాల్‌రెడ్డి తెలిపారు. గురువారం భ్రమరాంబిక, గుంత రామలింగేశ్వరాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాల కరపత్రాలను ఆలయ కమిటీ సభ్యులతో కలిసి అర్చకులు విడుదల చేశారు. శిథిలావస్థకు చేరుకున్న గుంత రామలింగేశ్వరాలయాన్ని రూ.2కోట్లతో దాతలు, భక్తుల సహకారంతో పునర్నిర్మించినట్లు పేర్కొన్నారు. 14న, బుధవారం గణపతి, భ్రమరాంబిక, ఆంజనేయస్వామి, సుబ్రహ్మణ్యస్వామి, సత్యనారాయణస్వా మి, రాఘవేంద్ర స్వామి, నవగ్రహ విగ్రహాలతోపాటు ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన చేయనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతిష్ఠాపనోత్సవాలకు భక్తులు తరలిరావాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం.
జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319433-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

విరమణ పదవికి మాత్రమే.. సేవకు కాదు

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- అల్వాల్‌పాడు మాజీ ప్రజాప్రతినిధులకు సన్మానం



మున్సిపల్‌చైర్మన్‌కుకేక్‌తి నిపిస్తున్న ఎమ్మెల్యే బండ్ల



సన్మానం పొందిన అల్వాల్‌పాడుస ర్పంచ్‌వీ రన్నగౌడ్, వార్డుస భ్యులతో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

ధరూరు, ఫిబ్రవరి 8 : ప్రజా జీవితంలో ప్రజాప్రతినిధిగా పదవీకి విరమణ ఉంటుంది కానీ ప్రజాసేవకు కాదని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని అల్వాల్‌పాడు గ్రామంలో మాజీ ప్రజాప్రతినిధులకు గురువారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండ్ల ముఖ్య అతిథిగా హాజరై మాజీ సర్పంచ్ వీరన్నగౌడ్ దంపతులు, మాజీ వార్డు సభ్యులకు పూలమాల, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదేండ్ల కాలంలో గ్రామ ప్రగతిలో సర్పంచులు అందించిన సేవలతో పోల్చుకుంటే, ఎమ్మెల్యేగా నాకంటే ఎక్కువ సర్పంచులే ప్రజల్లో ఉన్నారన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమాలు, హరితహారం, డ్రైడే, వైకుంఠధామం, పల్లెప్రకృతివనం, క్రీడా ప్రాంగణం, సీసీ రోడ్లు, రైతు వేదికలు, పల్లె దవాఖానలు వంటి మౌలిక సౌకర్యాలను అభివృద్ధి చేసి సర్పంచులు ప్రజల మన్ననలో చిరకాలం గుర్తింపు పొందారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పద్మావెంకటేశ్వర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్‌గౌడ్, గట్టు మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు హనుమంతు నాయుడు, బీఆర్ఎస్ నాయకులు ప్రభాకర్‌గౌడ్, వెంకటన్నగౌడ్, వెంకటేశ్వర శెట్టి, శ్రీకాంత్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా మున్సిపల్ చైర్మన్ జన్మదిన వేడుకలు

గద్వాల, ఫిబ్రవరి 8 : జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గద్వాల మున్సిపల్ చైర్మన్ కేశవ్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని మున్సిపల్ చైర్మన్‌తో కేక్ కట్ చేయించి తినిపించారు. కార్యక్రమంలో ఎంపీపీ విజయ్‌కుమార్, పీఏసీసీఎస్ చైర్మన్ సుభాన్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, జెడ్పీటీసీ రాజశేఖర్, కౌన్సిలర్లతోపాటు పట్టణ అధ్యక్షుడు గోవిందు పాల్గొన్నారు.

అంధుల ఆశ్రమ పాఠశాలలో..

గద్వాలటౌన్, ఫిబ్రవరి 8 : గద్వాల మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ జన్మదినోత్సవ వేడుకలను గురువారం నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని అంధుల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి బీఎస్ కేశవ్ హాజరై విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి విందును ప్రారంభించారు. అనంతరం ఆయన నివాసంలో కౌన్సిలర్లు, నాయకులు ఆయనతో కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.

‘పది’లోవం దశాతం ఉత్తీర్ణత సాధించాలి

- జోగులాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

విద్యాధికారులతో మాట్లాడుతున్నకలె క్టర్ సంతోష్

గద్వాల, ఫిబ్రవరి 8 : జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారులకు ఆదేశించారు. కలెక్టరేట్‌లో పదోతరగతి విద్యార్థులకు విద్యాబోధన, ప్రత్యేక తరగతుల నిర్వహణ, పర్యవేక్షణ తదితర అంశాలపై జిల్లా, మండల విద్యాశాఖ అధికారులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యాశాఖ అధికారులు సమస్యలు ఉన్న పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఉత్తీర్ణత శాతం పెంచడానికి ఏ విధమైనా చర్యలు తీసుకుంటున్నారని అధికారులను ప్రశ్నించారు. విద్యార్థులకు స్లిప్‌టెస్టులు పెడుతున్నారా, అయితే ఇప్పటి వరకు ఎన్ని పెట్టారు ఎంత మంది విద్యార్థులు హాజరయ్యారు విద్యార్థులకు వచ్చిన మార్కులు ఎన్ని మండలంలోని పాఠశాలల వారీగా వివరాలను కలెక్టర్ విద్యాశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. ఆయా సబ్జెక్ట్‌లో విద్యార్థుల బోధన విషయంలో ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలన్నారు. విద్యార్థి భవిష్యత్‌కు పదో తరగతి పునాది లాంటిదని చెప్పారు. సబ్జెక్ట్ టీచర్లు,ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో పని చేస్తే అనుకున్న ఫలితాలు వస్తాయని ఆదిశగా కృషి చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఇన్‌చార్జి డీఈవో ఇందిర తదితరులు పాల్గొన్నారు.

జంతువులపై స్నేహపూర్వకంగా ఉండాలి

జంతువులపై ప్రతిఒక్కరూ స్నేహపూర్వకంగా ఉండాలని జంతువులను సంరక్షించడం మన బాధ్యతని కలెక్టర్ సంతోష్ అన్నారు. ఐడీవోసీలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జంతువులపై ప్రజలు సాన్నిత్యం, జంతు సంక్షేమం కోసం ప్రతిపౌరుడు విధిగా పాటించాల్సిన నిబంధనలు తదితర అంశాలపై ముద్రించిన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పెంపుడు జంతువులకు రోగనిరోధక టీకాలు వేయించాలని సూచించారు. జంతు హింస చేయరాదన్నారు. కార్యక్రమంలో జిల్లా పశువైద్యాధికారి వెంకటేశ్వర్లు, పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వదంతులను నమ్మొద్దు

- జోగులాంబ గద్వాల ఎస్పీ రితిరాజ్

గద్వాల అర్బన్/ మల్దకల్, ఫిబ్రవరి 8 : జిల్లాలో చిన్నారుల ఆపహరణ అంటూ సోషల్ మీడియాలో వచ్చిన పోస్టులు నిజం కావని, ఇలాంటి వదంతులపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎస్పీ రితిరాజ్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ఎక్కడో జరిగిన వీడియోస్ ఫొటోలను జిల్లాలోని వాట్సాప్ గ్రూపుల్లో పోస్టు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. సోషల్‌మీడియాలో వస్తున్న వాటిపై జిల్లా పోలీసులకు ఎలాంటి సమాచారం లేదన్నారు. సోషల్‌మీడియాలో వచ్చిన విషయం మొత్తం ఫేక్ అని అన్నారు. ఈ విషయంపై సోషల్‌మీడియాలో పెట్టిన వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా ఈ నెల 7వ తేదీన మల్దకల్ మండలకేంద్రంలో దశమికట్ట వద్ద చిన్నారిని ఆపహరణకు యత్నించారని, తాగడానికి నీటిని తెమ్మని చెప్పి నీళ్లు తాగే నెపంతో వారి వెంట తెచ్చుకున్న దుప్పట్లో చిన్నారిని బంధించేందుకు ప్రయత్నిస్తుండగా గ్రామస్తులు చూసి వారిని చితక బాదినట్లు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ ఘటనపై గ్రామస్తుల కథనం మేరకు బుధవారం గ్రామంలో దూదిపరుపులు అమ్మేందుకు కర్నూల్ ప్రాంతం నుంచి కొంత మంది వచ్చారు. వారికి దప్పిక కావడంతో తాగటానికి నీళ్ల కావాలని అడగటంతో ఓ చిన్నారి నీటిని తెచ్చి ఇచ్చింది. నీటిని తాగుతూ చెయ్యి పట్టుకోడవంతో ఆ చిన్నారి కేకలు వేయడంతో గమనించిన గ్రామస్తులు వాడిని దేహశుద్ధి చేసి వదిలి పెట్టారు. అయితే సోషల్ మీడియాలో వచ్చిన ఫొటోలు మాత్రం ఇవి కాదని పేర్కొంటున్నారు. ఈ విషయం ఆ నోటా, ఈ నోటా మరుసటి రోజు సోషల్ మీడియాలో వెలుగులోకి రావడంతో ఒక్క సారిగా గ్రామంలో ప్రజలు ఆందోళన చెందారు. ఈ విషయంపై ఎస్సై కల్యాణ్ కుమార్‌ను వివరణ కోరగా ఈ విషయంపై ఎవరూ ఫిర్యాదు చేయలేదన్నారు. ఈ ఘటనపై ఆరా తీశామని అయితే నిన్న జరిగిన ఘటనకు 2018 సంవత్సరంలోని ఫొటోలను పెట్టి సోషల్ మీడియాలో మార్పింగ్ చేసి పెట్టారన్నారు. గ్రామస్తులు ఎవరూ కూడా ఇలాంటి వాటిని నమొద్దన్నారు.

పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాసులు

గద్వాల, ఫిబ్రవరి 8 : జిల్లాలో నాలుగో తరగతి పూర్తి చేసి ఐదో తరగతి గురుకుల ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అదనపు కలెక్టర్ శ్రీనివాసులు సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా గురుకుల కోఆర్డినేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 11న టీజీసెట్ 5వ తరగతి ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో గురుకుల ప్రవేశ పరీక్ష రాసే అభ్యర్థులు 4,172మంది విద్యార్థులు ఉన్నారని వారి కోసం 12సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఆదివారం ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా కోఆర్డినేటర్ రఘు పాల్గొన్నారు.

చలో నల్లగొండ పోస్టర్‌విడు దల

పోస్టర్ విడుదల చేస్తున్నబీఆ ర్ఎస్‌నా యకులు

వనపర్తి,ఫిబ్రవరి 8 : కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కుల కోసం నల్లగొండ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన బహిరంగ సభ సంబంధించి చలో నల్లగొండ పోస్టర్‌ను గురువారం విడుదల చేసినట్లు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రమేశ్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాగునీరు ప్రయోజనాలను కాపాడుకోవడానికి ఏర్పడిందని కేసీఆర్ పదేండ్లలో తెలంగాణ రైతుల ప్రయోజనాలను కాపాడారన్నారు. కాంగ్రెస్ పార్టీ వచ్చిన రెండు నెలలోనే ప్రాజెక్టుల నిర్వహణ కృష్ణా రివర్ బోర్డుకు అప్పజెప్పి రైతులకు తీవ్ర అన్యాయం చేస్తుందని దుయ్యబట్టారు. కృష్ణా జలాల్లో మన హక్కుల కోసం నల్లగొండలో బీఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభ నిర్వహిస్తుందని ప్రజలు భారీగా తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ శ్రీధర్, పరంజ్యోతి, రమేశ్, తిరుమల్, రహీమ్ పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ల్యాబ్ దగ్ధం

మల్దకల్, ఫిబ్రవరి 8 : షార్ట్ సర్క్యూట్‌తో ల్యాబ్ దగ్ధమైన ఘటన మండల కేంద్రంలో గురువారం రాత్రి చోటు చేసుకున్నది. కేఎల్‌కే ల్యాబ్ యజమాని కల్యాణ్ వివరాల మేరకు ల్యాబ్‌లో ఏసీని ఆన్ చేయగా షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి పరికరాలన్నీ బూడిద అయ్యాయన్నారు. మంటలను ఆర్పటానికి గానూ జిల్లా కేంద్రం నుంచి ఫైర్ ఇంజిన్ వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారన్నారు. అప్పటికే మిషన్లు, ఇతర పరికారాలు కాలిపోగా రూ. 8లక్షలు నష్టం వాటిల్లిందన్నారు.

పాలిటెక్నిక్ కళాశాల హాస్టల్ నిర్మాణాలు చేపట్టాలి

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 8 : పాలిటెక్నిక్ కళాశాల హాస్టళ్ల నిర్మాణాలను త్వరితగతిన చేపట్టాలని అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీశ్‌యాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలను అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నందున పాలిటెక్నిక్ కళాశాల అభివృద్ధికి, హాస్టళ్ల నిర్మాణానికి గత ప్రభుత్వం రూ.22కోట్ల నిధులు ప్రవేశపెట్టిందని, వాటిలో రూ.8కోట్ల80లక్షల హాస్టళ్ల నిర్మాణానికి మంజూరు చేశారని గుర్తుచేశారు. ఈ నిధులను నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పాలిటెక్నిక్ కళాశాల హాస్టల్ నిర్మాణానికి అదనంగా రూ.10కోట్ల నుంచి రూ.15కోట్ల వరకు అవసరమవుతుందని అందుకు వనపర్తి ఎమ్మెల్యే బడ్జెట్ సమావేశాల్లో నిధులు మంజూరయ్యేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు ఖాదర్‌పాషా, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గంధం నాగరాజు, కళాకారులు మిద్దె నాగేశ్, నాయకులు శివకుమార్, రాములు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమాచారం యుడైస్‌లో పొందుపర్చాలి

ఎర్రవల్లి చౌరస్తా, ఫిబ్రవరి 8: విద్యార్థుల సమగ్ర సమాచారం ఆన్‌లైన్ యుడైస్‌లో పొందుపర్చాలని విద్యాశాఖ అధికారులు తెలిపారు. మండలంలోని 8 పాఠశాలల్లో మండల విద్యాశాఖ అధికారుల బృందం ఆన్‌లైన్‌లో విద్యార్థుల సమాచారాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల సమగ్ర సమాచారం యుడైస్‌లో ఎలాంటి తప్పులేకుండా పొందుపర్చాలని, యుడైస్‌లో మార్పులు, చేర్పులకు తమను సంప్రదించాలని మండల విద్యాశాఖ అధికారురులు తెలిపారు. కార్యక్రమంలో ఖాజా, హనుమంతు, మద్దిలేటి పాల్గొన్నారు.

నేడు పురంధరదాసుల ఆరాధన

మల్దకల్, ఫిబ్రవరి 8 : మండలకేంద్రంలోని శేషదాస నిలయంలో శుక్రవారం పురంధరదాసుల ఆరాధనోత్సవాలు ఘనంగా నిర్వహించడానికి శేషదాస వంశస్థులు ధీరేంద్రదాస్, రాఘవేంద్రదాస్ ఏర్పాట్లు పూర్తి చేశారు. పురంధర దాసు గొప్ప కన్నడ వాగ్గేయకారుడు. తన దివ్య గానామృతంతో సకల జనావళిని తరింప జేసిన పుణ్య పురుషుడు. ఈయన క్రీ.శ. 1484లో పుణె సమీపంలో గల చిన్న గ్రామంలో జన్మించాడు. తండ్రి వరదప్ప నాయకర్, తల్లి శారదమ్మ. పురంధర దాసుల సంకీర్తనలు నాలుగు లక్షలకు పైగా ఉన్నాయి. ఇతను అన్నమయ్య సమకాలికుడిగా పేరు గాంచినట్లు పురాణాల్లో కూడా పేర్కొన్నట్లు తెలుస్తున్నది. పురంధరదాసు కన్నడ సాహిత్య లక్ష్మీకి ముద్దు బిడ్డడై క్రీ.శ.1564లో శ్రీరంగధామం చేరుకున్నాడు. ఈ ఆరాధనకు రాయచూర్, బెంగళూర్‌తో పాటు కర్నూల్, గద్వాల, అయిజ మండలాల్లోని గ్రామాల భక్తులు అధికసంఖ్యలో తరలి వస్తుంటారు.

సేవాగుణం అలవర్చుకోవాలి

గద్వాల/మల్దకల్, ఫిబ్రవరి 8 : ప్రతిఒక్కరూ సేవాగుణం అలవర్చుకోవాలని ఎంఈవో సురేశ్ అన్నారు. గురువారం హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో గద్వాల, మల్దకల్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షప్యాడ్లు, పెన్ను, పౌచ్‌లు ఉచితంగా అందజేయగా వాటిని విద్యార్థులకు ట్రస్ట్ నిర్వాహకులతో కలిసి ఎంఈవో అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పరమేశ్వర్‌రెడ్డి ట్రస్ట్ నిర్వాహకులు రత్నసింహారెడ్డి, శ్రీకాంత్, కిరణ్‌కుమార్‌రెడ్డి, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్నపా రిశుధ్యవా రోత్సవాలు

ఆత్మకూరు, ఫిబ్రవరి 8 : వారం రోజులపాటు నిర్వహించనున్న పారిశుధ్య వారోత్సవాలు గ్రామాల్లో కొనసాగుతున్నాయి. మురుగు కాల్వల్లో చెత్తాచెదారం తొలగింపు, రహదారుల వెంట మురుగు పారకుండా చర్యలు, కంపచెట్ల, చెత్త తొలగింపు తదితర చర్యలను గురువారం చేపట్టారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, మాజీ పాలకవర్గ ప్రతినిధులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

అయిజ, ఫిబ్రవరి 8: మండలంలోని గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎంపీడీవో సాయిప్రకాశ్ తెలిపారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా వీధులను శుభ్రపర్చి చెత్తను డంపింగ్ యార్డులకు తరలించినట్లు పేర్కొన్నారు. వీధిదీపాలు వెలిగేలా చూడడం, ఎండాకాలం నర్సరీల్లో మొక్కలకు నీరు అందించడం, తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని కార్యదర్శులకు సూచించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆత్మకూర్‌లోప నులనుప ర్యవేక్షిస్తున్నఎం పీడీవోవెం కటేశ్వర్లు

మల్దకల్ మండలంలో..

మల్దకల్, ఫిబ్రవరి 8 : మండలకేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా గురువారం గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలపై అధికారులు దృష్టి సారించారు. ముందుగా మురుగు కాల్వలను శుభ్ర పర్చడం, గుంతలను పూడ్చడం తదితర పనులు చేపట్టారు. కార్యక్రమంలో కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు, ఏపీవో, టెక్నికల్ అధికారులు పాల్గొన్నారు.

కంప చెట్ల తొలగింపు

కొత్తకోట, ఫిబ్రవరి 8 : పట్టణంలోని 15వ వార్డు ఎస్సీ కాలనీలో గురువారం కంప చెట్లను తొలగించినట్లు కౌన్సిలర్లు ఖాజామైనుద్దీన్ తెలిపారు. సమస్యను మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని దృష్టికి తీసుకెళ్లగా డోజర్ సాయంతో కంప చెట్లను తొలగించారు.

విద్యార్థుల బోధన తీరు భేష్

గద్వాలటౌన్, ఫిబ్రవరి 8 : చదువులో వెనుకబడిన వారికి తమ ప్రతిభతో బోధన చేస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థుల తీరు భేష్ అని ఎం